# హేమాచలుడిని దర్శించుకొన్న ఏఎస్పీ

మంగపేట, జనవరి 19(ప్రజా జ్యోతి ): మంగపేట మండలం మల్లూరు లోని శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామిని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని పూజలు చేశారు.ఆలయానికి విచ్చేసిన ఏఎస్పికి ముందుగా అలయ సాంప్రదాయం



ప్రకారం అలయ అర్చకులు స్వాగతం పలికారు. తరువాత గర్భలయంలోని స్వామి వారికీ అర్చకులు వారిపేరు న అర్చన చేసి స్వామి వారి విశిష్ట త వివరించి ఆశీర్వాచనం చేసి శేషవస్త్రాలు తీర్థప్రసాదలు అందచేశారు.వీరి తో పాటు మంగపేట ఎస్ ఐ టివిఆర్ సూరి, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

సోమవారం 20, జనవరి 2025 పేజీలు 6


# మళ్ళీ రేషన్ కార్డు లొల్లి




2 లో..

మంగపేట, జనవరి 19(ప్రజా జ్యోతి ): రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న కాలానికి చరమ గీతం పడుతుంది అని భావించిన లబ్ధిదారులు తిరిగి అవే అవస్థలు పడుతున్నారు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న కాలానికి చరమ గీతం పడుతుంది అని భావించిన లబ్ధిదారులు తిరిగి అవే అవస్థలు పడుతున్నారు. రేషన్ కార్డులు వస్తున్నాయి అని సంతోష పడే లోపే లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేకపోవడంతో మళ్ళీ ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాల్సి వస్తుందో అని భయపడుతున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వేలో ఎక్కువ జనాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నది రేషన్ కార్డు సర్వే కోసమే. కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం అన్న ప్రభుత్వం మాటతో గల్లంతు అయిన కొత్త రేషన్ కార్డు ఆశ మళ్ళీ చిగురించింది. అయితే వాళ్ళు అనుకున్న ఆశలు అడియాశలు అయ్యాయి. తలమడుగు మండలంలో వేలాదిగా ప్రజలు రేషన్ కార్డు కోసం అప్లై చేస్తే కేవలం కొంత మంది పేర్లు మాత్రమే అర్హుల జాబితాలో రావడంతో పేర్లు రానివారు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.

# నేటి ప్రజావాణి తాత్కాలిక రద్దు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 19 (ప్రజాజ్యోతి)**

నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల విచారణ ప్రక్రియలో జిల్లా, మండల స్థాయి అధికారులు భాగస్వాము లైనందున నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమా న్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ప్రజావాణి తాత్కాలిక రద్దుపై ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు.

2లో..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**గార్ల,జనవరి 19 (ప్రజా జ్యోతి)**

గార్ల మండలంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1997-98లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు గుర్తు చేసుకున్నారు.28 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. 1997-98 పదోతరగతి విద్యార్థులు అందరూ ఈరోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురువులు జ్యోతి,శారద, రామన్న,వేంకటేశ్వర్లు, అప్పయ్య,వజ్రం నాగేశ్వరావు,పూర్వ ఉపాధ్యాయ సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్టా రమేష్,వధూద్, కొండల్ రెడ్డి,వెంకట ప్రసాద్, హేమవతి,అరుణ కుమారి,శైలజ ,అనిత, భారతి,కవిత, హరిబాబు, ఉపెందర్, షబ్బీర్, రవి, నరసింహారావు,సంపత్ మరియు ప్రవీణ్ అందరూ విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసిన కర్నూరి రత్నాకర్ రెడ్డి

**రాయపర్తి, జనవరి 19, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ను హైదరాబాద్ లోని తన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్దురి రత్నాకర్ రెడ్డి పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం



తాసిల్దార్ శ్రీనివాస్.



**రాయపర్తి, జనవరి 19, ప్రజాజ్యోతి.**

అర్హులైన గ్రామప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి కృషి చేస్తామని రాయపర్తి మండల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుండి 20 పథకాల లబ్ధిదారుల ఎంపికకు క్షేత్ర పరిశీలన కార్యక్రమం చేపట్టిందని, ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలను దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించడం జరుగుతుంది అన్నారు. ఎవరు కూడా దీనిపైన ఎలాంటి అపోహలకు తావివ్వ వద్దని అర్హులు అయితే నేరుగా పతకాలను వర్తింప జేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో భారీగా ప్రజలు పాల్గొన్నారు. వారు అడిగిన ప్రశ్నలకు తాసిల్దార్ చక్కని సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఏ.పీ.వో కుమార్, పంచాయతీ కార్యదర్శి వల్లపు వినోద్ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి తాత్కాలిక రద్దు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి బ్యూరో జనవరి 19 (ప్రజాజ్యోతి)**



నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల విచారణ ప్రక్రియలో జిల్లా, మండల స్థాయి అధికారులు భాగస్వామ్యం లైనందున నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమా న్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ప్రజావాణి తాత్కాలిక రద్దుపై ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు.జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయి విచారణ, 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.

# మళ్ళీ రేషన్ కార్డు లొల్లి

మొదటి పేజీ తరువాయి

**మంగపేట, జనవరి 19(ప్రజా జ్యోతి):**

రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న కాలానికి చరమ గీతం పడుతుంది అని భావించిన లబ్ధిదారులు తిరిగి అవే అవస్థలు పడుతున్నారు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న కాలానికి చరమ గీతం పడుతుంది అని భావించిన లబ్ధిదారులు తిరిగి అవే అవస్థలు పడుతున్నారు. రేషన్ కార్డులు వస్తున్నాయి అని సంతోష పడే లోపే లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేకపోవడంతో మళ్ళీ ఎన్ని సంవత్సరాలు ఎదురు చూడాల్సి వస్తుందో అని భయపడుతున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వేలో ఎక్కువ జనాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నది రేషన్ కార్డు సర్వే కోసమే. కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం అన్న ప్రభుత్వం మాటతో గల్లంతు అయిన కొత్త రేషన్ కార్డు ఆశ మళ్ళీ చిగురించింది. అయితే వాళ్ళు అనుకున్న ఆశలు అడియాశలు అయ్యాయి. తలమడుగు మండలంలో వేలాదిగా ప్రజలు



రేషన్ కార్డు కోసం అప్లై చేస్తే కేవలం కొంత మంది పేర్లు మాత్రమే అర్హుల జాబితాలో రావడంతో పేర్లు రానివారు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.

ప్రభుత్వం నుండి రేషన్ కార్డు లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేకపోవడంతో ఖంగు తిన్న లబ్ధిదారులు ఇప్పుడు లబోదిబో అంటున్నారు. కొన్ని సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డు కోసం వేచి చూస్తున్న వారికి ఇప్పుడు సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. ప్రభుత్వం ద్వారా వచ్చే ఎటువంటి లబ్ధి అయినా రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. కార్డు కోసం అన్ని అర్హతలు కలిగి ఉన్న తమకు వస్తుంది అనుకున్న వాళ్ళు ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అయితే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు మంజూరు చేస్తాం అని ప్రభుత్వం చెప్పడంతో కాస్త మనశాంతిగా ఉన్నారు. అలాగే మరోమారు సర్వే చేసి లబ్ధిదారులు ఎవ్వరు నష్టపోకుండా చూస్తాం అని అధికారులు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు మరోమారు సర్వే చేసి నిజమైన అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకువాలని కోరుతున్నారు.

# ఘనంగా రెడ్డి సంఘం ద్వితీయ మహాసభ





**భీమదేవరపల్లి జనవరి 19 ప్రజా జ్యోతి :** మండలంలోని చంటయ్యపల్లి గ్రామపంచాయతీ గ్రామంలో రెడ్డి కులస్తులు శ్రీ వీరభద్ర రెడ్డి సంఘా ద్వితీయ వార్షికోత్స వ సభ రెడ్డి సంఘం అధ్యక్షులు గుర్రాల భాస్కర్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. మొదట ఇటీవల మృతి చెందిన గుర్రాల మల్లారెడ్డి ,పందిళ్ళ దేవేంద్ర మృతికి సంతాపంగా రెండు నిమిషాలు సంఘ సభ్యులు ఆత్మ శాంతికై మౌనం పాటించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు గుర్రాల నేపాల్ రెడ్డి ,మా రెడ్డి తిరుపతిరెడ్డి నివేదికను చదివి వినిపించారు . సంఘం దృష్టికి పలు అంశాలను తీసుకురాగా సభ్యులు చప్పట్లతో ఆమోదించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ,రాజకీయాలకు అతీతంగా సంఘాన్ని అభివృద్ధి దిశలో తీసుకు వెళ్లాలని అన్నారు. ఇటీవల మృతి చెందిన సంఘ సభ్యులు గుర్రాల మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు సంఘంలో ఉన్నటువంటి వాటాలు డిపాజిట్లు తిరిగి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రాల మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రాజరెడ్డి ,ప్రధాన కార్యదర్శి నూగురి సంపత్ రెడ్డి,పాటు కమిటీ సభ్యులు పందిళ్ళ శంకర్ రెడ్డి, రాజిరెడ్డి ,రవీందర్ రెడ్డి,ఎర్రబెల్లి లింగారెడ్డి, గుర్రాల రాజు ,మహేందర్ రెడ్డి ,మా రెడ్డి లక్ష్మారెడ్డి ,పందిళ్ళ రవీందర్ రెడ్డి ,గుర్రాల తిరుపతిరెడ్డి, అలిగి రెడ్డి విష్ణు ,రాజిరెడ్డి, సతీష్ ,నూగురి చంద్ర ప్రకాష్ రెడ్డి, గుర్రాల రఘుపతి రెడ్డి, ఎర్రబెల్లి నరసింహారెడ్డి, దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకము

**భీమదేవరపల్లి జనవరి 19 ప్రజాజ్యోతి....**

విలేకరులు వాస్తవాలను వెలుగు లోకి తీసుకు రావడంలో సమాజంలో వారి పాత్ర కీలకమైనదని హనుమ కొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని ముల్కనూర్ లో గల ప్రెస్ క్లబ్ లో మండల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభు త్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పాత్రికేయులు పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి ,చిదురాల స్వరూపలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జానా రమేష్, గౌరవ అధ్యక్షుడు అజయ్ కుమార్,ఉపాధ్యక్షుడు మాడుగుల రాజకుమార్, ప్రధాన కార్యదర్శి జక్కుల



మల్లికార్జున్, విజయ్, రమణారెడ్డి, సంపత్ , కిషోర్ ,బాలాజీ, రమేష్, నాగరాజు, శ్యాము ,శ్రీనాథ్ ,ఎలక్ట్రానిక్ మీడియా కోలా రమేష్, సిద్దు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

**– పెద్ది వెంకట్ నారాయణ**

**భీమదేవరపల్లి జనవరి 19 ప్రజాజ్యోతి....**

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి పెద్ది వెంకట్ నారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. క్రీడలో విజయం సాధించిన విజేతలకు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక ధృఢత్వం తోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని క్రీడల్లో గెలుపోటములు సహజమని.. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్త, ప్రకాష్,సుదర్శన్ రెడ్డి, స్వరూప సమ్మయ్య ,గోపి, కాంగ్రెస్ యూత్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శివారెడ్డి , కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ ,రాజు , క్రీడాకారులు ,తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి

**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని దుబ్యాల గామనికి చెందిన బీఎస్పీ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగి యేసు రత్నం,అలాగే బిళ్ళ కంటి రాజేశ్వరరావు తల్లి రమణమ్మ ఇటీవల మరణించినారు. వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన మాజీ జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య,మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మాజీ ఎంపీటీసీలు బిక్కినేని అనిత సంపత్ రావు,పోల్ దాసరి రాజేశం, బిక్కినేని సరోత్తం రావు,బిళ్ళకంటి జగపతిరావు,రామ్ చందర్రావు,సంఘీ కుమార్,ప్రవీణ్ రావు తదితర పాల్గొన్నారు.



## 1984..85 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ముందస్తు ఏర్పాట్లు



**భీమదేవరపల్లి జనవరి 19 ప్రజా జ్యోతి**

1984..85 సంవత్సర విద్యార్థులు 40 సంవత్సరాల వార్షికోత్సవం సభకు ముందస్తు ఏర్పాట్లను పూర్వ విద్యార్థులు పర్యవేక్షించారు. ఆదివారం మండలంలోని కొత్తకొండ దేవాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థులు జిల్లా సెకండరీ పాఠశాల వేలేర్ లో 1984..85 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయులు కలుసుకొని ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏప్రిల్ ..28 ..2025 సంవత్సరంలో ధర్మసాగర్ మండల్ వేలేరు ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసుకోనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. 40 సంవత్సరాల తర్వాత ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగినది. 40 సంవత్సరాల అపూర్వ కలయిక , పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,ఘనంగా జరుపుకోవడం జరిగింది. చిన్ననాటి జ్ఞాపకాలను మిత్రులందరు చర్చించుకుంటూ ఆనందంగా గడపడం జరిగింది. ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామని మనోధైర్యాన్ని కల్పించాలని హాజరైన మిత్రులు తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓసి త్రీ లో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషా కు ఆర్థిక సహాయం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19**



గణపురం మండలంలోని ఓ సి త్రీ లో ఇటీవల వాల్వో ట్రక్ యాక్సిడెంట్లో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషా కు ఓసి త్రీ లో పనిచేసే మూడు షిఫ్ట్ ట్రక్ డ్రైవర్లు అందరు కలిసి 86000/-వేల రూపాయలు ఓ సి త్రీ యూనియన్ నాయకులు ట్రక్ డ్రైవర్స్ అందరూ కలిసి అన్వర్ పాషా స్వగృహం గణపురంలో వారి ఇంటివద్దకు వెళ్లి భార్య యాకుభి కుమారులు అసిన్ అరిన్ లకు 86000/-వేల ఆర్థిక సహాయం అందజేశారు ఓసి త్రీ యూనియన్ నాయకులు అధ్యక్షులు మాచర్ల కనకయ్య రవి దేవేందర్ బాలకృష్ణ సురేందర్ అశోక్ శశి కుమార్ సతీష్ సందీప్ సురేష్ కుమార్ రెడ్డి యాకుబ్ ఉపేందర్ దీపక్ పటేల్ తదితరులు పాల్గున్నారు.


## దౌలత్ నగర్ గ్రామంలో సర్వే వివరాలను పరిశీలించిన అధికారులు

**పర్వతగిరి, జనవరి 17 (ప్రజా జ్యోతి):** పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామ పంచాయితీలో డిపిఓ ,ఎంపీవో,ఎంపీడీఓ, ఏఈఓ ఇందిరమ్మ భరోసా, రేషన్ కార్డుల లబ్దిరారుల సర్వే వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దౌలత్ నగర్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఇంచార్జ్ కత్తుల శ్రీశైలం యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఆడెపు కుమారస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా సగర (ఉప్పర) సంఘం కమిటీ ఎన్నిక



## అధ్యక్షుడుగా దేవునూరి చంద్రమౌళి

**భూపాలపల్లి బ్యూరో జనవరి 19 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సగర ఉప్పర సంఘం జిల్లా కమిటీని ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర సగర (ఉప్పర)సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా దేవునూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి ఆయిలి మారుతి, కోశాధికారిగా పోలంపల్లి సుధాకర్, గౌరవ అధ్యక్షుడుగా ఎంజాల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కొడుపాక సత్య కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుల కవిత, కోశాధికారిగా ఎంజాల రాధిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మాకు ఇచ్చిన బాధ్యతలను సగర ఉప్పర జాతి కోసం నిరంతరం కష్టపడి ముందుకు తీసుకువెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర సంఘం కోశాధికారి వల్లకొండ కుమారస్వామి, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు మార్క రమేష్, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గొండ్ల స్రవంతి, మరియు కాని గంటి శ్రీనివాస్, కొడిపాక సదానందం, మంగ నూరి రఘు, భూపాలపల్లి జిల్లా హడహక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ల కుమారస్వామి, ఎంజాల రాజన్న,అనిశెట్టి శ్రీధర్ జిల్లాలోని అన్ని మండల గ్రామ కమిటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వివేకానంద పరపతి సంఘం 12వ వార్షికోత్సవ సభ

**– నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా ముక్కెర సుధాకర్**

**పర్వతగిరి ,జనవరి 19 (ప్రజా జ్యోతి)**


పర్వతగిరి మండల కేంద్రంలో వివేకానంద పరపతి సంఘం 12వ వార్షికోత్సవ సమావేశంలో పర్వతగిరి మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించగా ఈ వార్షికోత్సవ సందర్భంగా 12 సంవత్సరాల పూర్తి చేసిన వార్షిక నివేదికలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా ముక్కెర సుధాకర్, ఉపాధ్యక్షులుగా బైరి అశోక్, ప్రధాన కార్యదర్శిగా జంగ ప్రసాద్ , సహాయ కార్యదర్శిగా వన్నాల రాజశేఖర్, కోశాధికారిగా కూసం ప్రవీణ్, ఆర్గనైజర్ గా పుల్లూరి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముక్కెర సుధాకర్ మాట్లాడుతూ పరపతి సంఘం ఉన్నతికి సభ్యుల అవసరానికి పాటుపడతానని, సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని తెలిపారు. మన యొక్క వార్షిక నికర ఆదాయం 24 లక్షలు దాటిన సందర్భంగా కమిటీని



అభినందించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు ఎర్రబెల్లి హరికుమార్, కమిటీ వ్యవస్థాపకులు జంగ వీరమల్లు, మధ్యబోయిన సంతోష్, నీరటి ఉపేందర్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట జనవరి 18 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండల పరిధిలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామానికి చెందిన ఎస్. ఎల్.ఐటీ అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సౌజన్యంతో సుమారు 2 లక్షల రూపాయల వ్యయంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ కు కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు పాటిస్తూ పే బాక్ టు సొసైటీ అనే నినాదంతో కంపెనీ ఎస్. ఎల్.ఐటీ అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం వారు కంపెనీ ఎంప్లాయ్ అందరు ఒక గొప్ప ఆలోచన తో పల్లెలో ఉండే ప్రజలకు సచ్చమైన మంచి నీరు అందించాలనే సదు ఉద్దేశంతో ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు అందరికి అభినందించి అలాగే గ్రామంలో ఉన్న చిన్నచిన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానన్నారు. అనంతరం కంపెనీ యాజమాన్యం వారిని ఎంప్లాయ్ లను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించారు. తదనంతరం కంపెనీ యాజమాన్యం వారు ఎంప్లాయిస్ అందరూ కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. వాటర్ ప్లాంట్ దాతలు శివకవి సంతోష్ ,మమత, శివకవి లింగమ్మ , చంద్రయ్య, సందీప్ , ప్రత్యూష, సద్దుల రాఘవేందర్, శ్రీలత, కొంతల వంశీ వరప్రసాద్ రెడ్డి, వెలుకుర్తి నవీన్, ఒంటెల సన్నీ రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, రిషికేశ్ రెడ్డి, అక్కల హంసిక, గొల్ల మల్లికార్జున్ తదితరులు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ మండల మహిళ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర మాలతి – శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎం.డి వలిపాషా , మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, భాస్కర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల, గ్రామ కాంగ్రెస్ స్థాయి నాయకులు, మిట్టపల్లి రమేష్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మడత ప్రశాంత్, మడత నరసయ్య , మడత రాములు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మండల ఉపాధ్యక్షునీ తల్లిని పరామర్శ



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట జనవరి 18 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండల పరిధిలోని బొక్కల గూడెం (వెంకట్రావు పల్లె ) గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యకాంతం తల్లి కుల్ల అరుణ కి ఇటీవల క్రిడ్నీ ఆపరేషన్ అవ్వగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి మనోధైర్యం కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాను ప్రసాద్ బొక్కల గూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడు యం.డి. వలిభాష, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముళ్ల భాస్కర్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు ప్రజలు అందుబాటులో ఉండాలి

**ఎంపీడీవో భద్రు నాయక్**

**మంగపేట, జనవరి 19(ప్రజా జ్యోతి ):** మండలంలోని 25 పంచాయతీలలో ఈ నెల 21 నుండి 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల కొరకు గ్రామ సభలను నిర్వహించి గ్రామ సభల ఆమోదం మేరకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో భద్రు తెలిపారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో



ప్రజాపాలనలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను ఇటీవల సమగ్ర కుటుంబ సర్వేలో హౌజ్ టు హౌజ్ సర్వే చేసి లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వరకు మండల అధికారుల ఆధ్వర్యంలో రెండో సారి ఫీల్డ్ సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశామని, వారి ఎంపికకు సంబంధించి ఈ నెల 21 నుంచి 24 వరకు 25 పంచాయతీలలో రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో భద్రు తెలిపారు. గ్రామసభలు జరిగే తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సభలకు హాజరై లబ్ధిదారుల ఎంపికకు సహకరించాలని కోరారు. గ్రామ సభలు ముగిసిన అనంతరం కూడా అర్హులైన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతుభరోసా లబ్ధిదారుల ఎంపిక నితంతర ప్రక్రియగా ఉంటుందని ఆయన తెలిపారు.

# రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల పై అవగాహన సదస్సు

## జన సేన జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్



**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్**

భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో జనసేన పార్టీ రాజకీయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఆకుల శ్రీకాంత్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకి కల్పించిన పంచాయతీరాజ్ విధుల గురించి అలాగే ప్రాధమిక హక్కుల గురించి జనసైనికులకి వివరించడం జరిగింది, అలాగే వార్డ్ మెంబర్,సర్పంచ్, ఎంపీపీ,జడ్పీటీసీ అధికారాలు,పోటీ చేయడానికి కావాల్సిన అర్హతల గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సుమారు యాభై మంది జన సేన సైనికులు పాల్గొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ఎప్పుడైతే నాయకుడికి తెలుస్తాయో అప్పుడే ప్రజల తరుపున ప్రజల హక్కుల కొరకు పోరాడగలడని తెలిపారు,రాజ్యాంగం కల్పించిన హక్కులు జనసైనికులకి తెలియజేశారు. రాబోయే రోజులలో ప్రతి జనసేన సైనికుడు ఒక నాయకుడై ప్రజల తరుపున ప్రజల హక్కుల కోసం,ప్రజా సమస్యలపై పోరాడుతారని తెలియచేసారు. పల్లెలు దేశానికి పట్టుగోమ్మలు అని, పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి జరుగుతుందని తెలియచేస్తూ పంచాయతీరాజ్ విధులు గురించి తెలియచేసారు, వాటిలో ముఖ్యంగా వ్యవసాయం,వైద్యం, ఆరోగ్యం,విద్య,రోడ్ల నిర్మాణం,తాగునిటీ సరఫరా,చిన్న తరహా గ్రామీణ పరిశ్రమలు, పేదరిక నిర్మూలన గురించి,మహిళా,శిశు సంక్షేమం,బలహీన వర్గాల సంక్షేమం, షెడ్యూల్ కులాల సంక్షేమం గురించి తెలియజేశారు. వీటిని ప్రజలకి అందేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందిఅని,వీటిలో ఏ ఒక్కటి అందకున్నా ప్రజాప్రతినిధులని అడిగే హక్కు ప్రజలకి ఉంది అని తెలియచేసారు. ప్రజలకి వారి హక్కులు తెలియచేస్తూ, ప్రజలకి ప్రశ్నించే గుణం అలవాటు చేస్తూ ప్రజా సమస్యలపై,ప్రజల హక్కుల కొరకు జనసేన పోరాటం చేస్తుందని,అధికారం కంటే అవినీతి రహిత పాలనా కోసమే జనసేన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు నిమ్మల ప్రవీణ్,చారీ, మహిపాల్,దుడం రాజు,సాధిక్,రాజేష్, మనోజ్,రమేష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడ పనిచేసినా కోటగుళ్ల తో ప్రత్యేక అనుబంధం

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19**



ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ కోట గుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతుల ప్రత్యేక పూజలు వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయి లు, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతిష్ఠించారు, అనంతరం మొదటిసారి దంపతులు ఆలయాన్ని సందర్శించి మొదట గణపతి పూజ నిర్వహించిన అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి శ్రీ భవానీ మాతకు పట్టు వస్త్రాలు చీరే సారె సమర్పించారు. అనంతరం పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు పూలమాలలతో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# జనవరి 20న గిరిజన చట్టాల సాధనకు మహాధర్నా

**– విజయవంతం చేయాలని ఆదివాసులకు పిలుపు**

**– కరపత్రాలు విడుదల చేసిన ఏఎస్పీ నాయకులు**



**వెంకటాపురం,జనవరి 19 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా,వెంకటాపురం మండలం ఏజెన్సీ సమస్యల సాధన కొరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన ఏటూరునాగారంలో జరిగే ర్యాలీ,మహాధర్నాను విజయవంతం చేయాలని ఆదివారం గిరిజన గ్రామాలలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పి మండల అధ్యక్షుడు తూర్స.కృష్ణబాబు మాట్లాడుతూ..ఏజెన్సీలో ఆదివాసుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఐటీడీఏ అడవి బిడ్డలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికీ త్రాగునీరు అందుబాటులో లేని గ్రామాలు ఉన్నాయని తెలిపారు. ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని,ఏజెన్సీలో గిరిజన చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు గిరిజనేతరులకు కొమ్ముగాస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసి సమాజ భవిష్యత్తుకై ఉద్యమిద్దాం!మన చట్టాలు, హక్కులను రక్షించుకుందా!అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు రాంబాబు,నరసింహారావు, రామకృష్ణ,సంధ్య,పావని నళిని,శంకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన




**వరంగల్ సిటీ, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

వరల్డ్ వైడ్ కన్స్యూమర్ రైట్స్ %డ% ప్రొటెక్షన్ సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ లో ఆదివారం ప్రయాణికులకు వినియోగదారుల హక్కుల గురించి వివరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ప్లాట్ ఫారం పైన ఉన్న దుకాణాల్లో వస్తువులు ఎం.ఆర్.పీ ధరల ప్రకారం అమ్ముతున్నారా, గడువు దాటిన వస్తువులు అమ్ముతున్నారా అని విచారించడం జరిగింది. వినియోగదారుల హక్కులను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ రామానుజ స్వామి, నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి, స్టేట్ చైర్మన్ డాక్టర్ సాంబమూర్తి, స్టేట్ వైస్ చైర్మన్ సముద్రాల లక్ష్మీనారాయణ, డివిజనల్ చైర్మన్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ చైర్మన్ బోనగిరి రాజన్న, సభ్యులు గాదే వాసుదేవ్, నూతన్ కుమార్, సిహెచ్ నాగరాజు, శైలజ, శ్రీదేవి, విజయ్ కుమార్, పాండురంగ విట్టల్ శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వెంకటాపురం క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**– మొదటి స్థానంలో నిలిచిన కొంగాల జట్టు**

**వెంకటాపురం,జనవరి 19 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఈ నెల13న కాఫెడ్ క్రీడా మైదానంలో మొదలైన వెంకటాపురం క్రికెట్ టోర్నమెంట్ ను సి.ఐ బండారి కుమార్ చేతుల మీదుగా లంచనంగా ప్రారంభించారు. ఏడు రోజులు పాటు సాగిన ఈ క్రీడలో మొత్తం 28 జట్లు పాల్గొన్నాయి. ఇందులో నుంచి వెంకటాపురం,కొంగాల రెండు జట్లు చివరి పోరుకు చేరుకున్నాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ లో వెంకటాపురం జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకొని ప్రత్యర్థిని బ్యాటింగ్ ఆహ్వానించింది. మొదట బ్యాటింగ్ చేసిన కొంగాల జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 14.2 ఓవర్లలో 130 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అనంతరం131పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెంకటాపురం జట్టు129 పరుగులు చేయడంతో కొంగల జట్టు ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. విన్నర్ జట్టులో సభ్యుడైన సాయి బ్యాటింగ్,బౌలింగ్,ఫీల్డింగ్ లో ఆల్ రౌండ్ పాత్ర పోషించడంతో అతనికి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ లభించింది. వెంకటాపురం ఎస్సై కొప్పుల.తిరుపతిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఎస్సై సాయికృష్ణ, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లుర్దురాజు,క్రికెట్ టోర్నమెంటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పై సింగరేణి ప్రత్యేక దృష్టి



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 19**

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పై సింగరేణి ప్రత్యేక దృష్టి ఓసి త్రీ పరిసర గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణపురం మండలం నగరంపల్లి లో నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన 898 మందికి వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పై సింగరేణి ప్రత్యేక దృష్టి సాధించిందని ఓసి త్రీ పరిసర గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని నగరంపల్లిలో ఓసి త్రీ పరిసర గ్రామాల ప్రజల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని భూపాలపల్లి సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మొదట వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ల నిర్వహణ అభినందనీయమని అన్నారు. కంపెనీలో పనిచేసే ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఈరోజుల్లో పని ఒత్తిడి, కుటుంబ పరమైన బాధ్యతల్లో పడి చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారని, వారి సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 17 విభాగాల్లో 898 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య,కేటీకే ఓసి త్రీ పిఓ భిక్షమయ్య, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి, డీజీఎం సివిల్ రవికుమార్, ఏజీఎం ఐ ఈ ఎస్ జ్యోతి, ఏ సి ఎం ఓ పద్మజ, ఏజెంట్ వన్ గ్రూప్ వెంకటరమణ, మేనేజర్ లు భాను ప్రసాద్ శ్రీనివాస్ సేఫ్టీ ఆఫీసర్ ఉమారావు జాకీర్ హుస్సేన్ తో పాటు సంక్షేమ అధికారులు సాయి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో హిందూ ముస్లింలు అందరూ సామానులే

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో మజీద్ – ఈ – తవక్కల్ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేసిన విజిట్ అవర్ మజీద్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సమాజంలో ఐక్యత, శాంతి,సామరస్యం సోదరభావం పెంపొందించడానికి ఇట్టి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమ ఉద్దేశం ఇస్లాం ముస్లింల పట్ల ఉన్నటువంటి అపోహలు తొలగి, సమాజ శ్రేయస్సుకు అందరినీ ఒకేతాటిపైకి తీసుకురావాలి అన్నారు. హిందువులు ముస్లింలు అనే భేదాభిప్రాయం లేకుండా అందరూ కలిసి ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ ఎండి ఖంరోద్దీన్, తాజుద్దీన్,అఫ్జల్, బియాబానీ,గౌస్, కమ్రుద్దీన్,రఫిక్, గఫూర్,రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కత్తి సంపత్,దాసరపు సదానందం,శాస్త్రాల కిరణ్,ఆడెపు సంపత్, మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్,కొయ్యల చిరంజీవి,బొల్లికొండ రాజయ్య,నాంపల్లి వీరేశం,వ్యాసనవేణి సతీష్ రావు, పెరుమాండ్ల క్రాంతి, పున్నమనేని ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు



## తాళ్ళపెల్లి అర్జున్ గౌడ్‌కు
# ఘన సన్మానం

**వరంగల్ సిటీ, జనవరి 19 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సంస్థాగత



ఎన్నికల సంఘటన పర్వ్- 2024 లలో ఖిలా వరంగల్ మండల అధ్యక్షునిగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా ఆదివారం 42 వ డివిజన్ కు చెందిన బిజెపి శ్రేణులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి తప్పక సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడి, సాధారణ కార్యకర్తను కూడా సమున్నత స్థానానికి చేర్చే పార్టీ బిజెపి అని, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని అన్నారు. తెలంగాణలో బీజేపీ 45లక్షల సభ్యత్వలతో, నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలతో అనూహ్య స్పందన వచ్చిందని, వారంతా బీజేపీ సిద్ధాంతానికి జేజేలు పలికే సైనికులు అని కొనియాడారు. రాబోయే రోజుల్లో పార్టీని ముందుండి నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మోహనాచారి, బక్కి రంజిత్, అరే కార్తీక్, చావల నాగరాజు, దారబోయిన అనిల్, ముత్తినేని విజయ్, చందర్, దుబ్యాల అశోక్, క్యాతం రంజిత్, బోయిని రంజిత్, ఇమ్మడిశెట్టి కిషన్, గాదె రాకేష్, గుండు రాజు, చందు, మునుపటి రాజు, నాకేర్తి తిరుపతి, బోరిశెట్టి రాజేష్, రంజిత్, ఆకుతోట రాజేష్, అజయ్, గరిగె రాజేష్, కన్నె రంజిత్, చావల సుదీర్, వినీత్, ఇంద్రసేనా తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సై సుధాకర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

**టేకుమట్ల జనవరి 19 ప్రజాజ్యోతి న్యూస్**

టేకుమట్ల మండల స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్ ను ఆదివారం బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి,ఎడ్ల రాజు,శ్రీపతి రవి,బొడ్డు రాజేందర్,సాద సుదర్శన్,కరాట్లపెల్లి సాయికిరణ్,స్వామి, సునీతరెడ్డి,ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

